నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

# మరోసారి ఆశీర్వదించండి.. మీ రుణం తీర్చుకుంటా..



యాదగిరిగుట్టలో కూరగాయలు విక్రయిస్తున్న మహిళను ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

- ఎంతో అభివృద్ధి చేశాం.. ఇంకా చేయాల్సింది ఉంది
- యాదగిరిగుట్టను మున్సిపాలిటీగా మార్చాం
- రూ. 1300 కోట్లతో యాదగిరి గుట్ట ఆలయ పునర్నిర్మాణం
- రోడ్డు విస్తరణ బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- మానసికంగా దెబ్బ తీయాలని కాంగ్రెస్ చూస్తున్నది
- విపక్షాలు వ్యక్తిగత ఆరోపణలకు దిగితే ఊరుకోం
- యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి ప్రచారం

2లో..

'ముఖ్యమంత్రి కేసీఆర్ బిడ్డగా మరోసారి మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి. మీ రుణం తీర్చుకుంటా' అని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వృద్ధులు, మహిళలను పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలోనే యాదగిరి గుట్ట ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. విపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉంటారని చెప్పారు.

– యాదగిరిగుట్ట, నవంబర్ 7

# కాంగ్రెస్ బూటకపు హామీలను ప్రజలు నమ్మరు

ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు



బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలో రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- బీబీనగర్ ప్రచారంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..

కాంగ్రెస్ బూటకపు హామీలతో జనంలోకి వస్తున్నదని, ఆ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని, బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలిపారు. అన్ని వర్గాలకు తోడ్పడే విధంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉన్నదని, మరోసారి గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

– బీబీనగర్, నవంబర్ 7

# భువనగిరిలో బీఆర్ఎస్‌కు బ్రహ్మాండమైన మెజార్టీ

మరోసారి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి

- భువనగిరి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసిన పైళ్ల
- కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలే..
- రెండు, మూడ్రోజుల్లో త్రిపుల్ ఆర్ బాధితులను కలుస్తా
- త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

3లో..

# నేతన్నల జీవితాల్లో వెలుగులు

## స్వరాష్ట్రంలో మారిన బతుకు చిత్రం

వివిధ సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న బీఆర్ఎస్ సర్కారు

- సామాజిక భద్రత కోసం నేతన్నకు చేయూత పథకం
- రైతుబంధు తరహాలో నేతన్న బీమా స్కీమ్
- కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతినెలా రూ. 3 వేలు జమ
- కొత్తగా చేనేత మగ్గం పథకం అమలు
- మళ్లీ అధికారంలోకి రాగానే మరిన్ని అమలు చేస్తామని బీఆర్ఎస్ హామీ



స్వరాష్ట్రంలో నేతన్నలకు మంచి రోజులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో దెబ్బతిన్న చేనేత కార్మికుల జీవితాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వెలుగులు నిండాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటూ అండగా నిలిచింది. ఉపాధి లేక వలస వెళ్లిన కార్మికులకు చేయూతనిచ్చింది. ప్రత్యేకంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ధీమా కల్పించింది. చేనేత మిత్ర, నేతన్నకు చేయూత, నేతన్నకు బీమా పథకం తదితర పథకాలను అమలు చేసి నేనున్నానంటూ ధైర్యాన్నిచ్చింది. నాడు తట్టాబుట్టా చేతబట్టుకుని వలస బాట పట్టిన కార్మికులు నేడు సొంతూర్లలో చేతినిండా పని దొరకడంతో సంతోషంగా బతుకుతున్నారు.

– యాదాద్రి భువనగిరి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)/ భూదాన్ పోచంపల్లి

IIIలో..